కల్తీ మద్యం కేసులో ముగిసిన నిందితుల కస్టడీ

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధన్ రావుతో పాటు జగన్మోహన్, రమేష్, అష్రఫ్, ఆలీ లను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకోవడం తెలిసిందే. మూడు రోజుల పాటు అనుమతి కోరుతూ కస్టడీ తీసుకోగా సోమవారం ఉదయం 10 గంటలకు కస్టడీ సమయం ముగిసింది. ఆ వెంటనే వారిని కోర్టులో హాజరు పరచాల్సి ఉంది. కాగా ఈ కేసులో మొత్తం 33 మంది నిందితులు ఉండగా, ఇప్పటికే 25 మందికి కస్టడి విచారణ పూర్తి చేశారు. ప్రస్తుతం కస్టడీకి తీసుకున్న 5 మంది నిందితుల వద్ద స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన అనంతరం తిరిగి వారిని సకాలంలో కోర్టులో హాజరు పరచి, సబ్ జైలుకు తరలించాల్సి ఉంది. అయితే ఎ1 నిందితుడు జనార్ధనరావుతో సహా మరో నలుగురు నిందితులు స్టేట్‌మెంట్లలో సంతకాలు పెట్టకుండా నిరాకరించినట్లు తెలిసింది. దీంతో సోమవారం ఉదయం 10 గంటలకే కస్టడీ సమయం ముగిసినప్పటికీ మధ్యాహ్నం 12:30 గంటల వరకూ నిందితులు ఎక్సైజ్ స్టేషన్‌లోనే ఉండుపోవాల్సి రావడంతో పోలీసులు మల్ల గుల్లాలు పడ్డారు. పోలీసులు తమ ఇష్టా రీతిలో విచారించి, వారికి ఇష్టం వచ్చినట్లు నివేదిక సిద్ధం చేసు కోవడం, తాము చెప్పినట్లు కాకుండా సంబంధం లేనివన్నీ చేర్చి సంతకం పెట్టమంటే ఎలా పెడతామని తిరగబడి సంతకం పెట్టకుండా నిందితులు పోలీసులకు ఝులక్ ఇచ్చినట్లు తెలిసింది. అప్పటికే కస్టడి సమయం ముగిసిపోవడం, జనార్ధనరావు తో పాటు

మిగతా నిందితులు సంతకాలు పెట్టమని తిరగబడటంతో ఎక్సైజ్ పోలీసులకు ఏం చేయాలో దిక్కు తోచక తలలు పట్టుకున్నారు. తరువాత ఏమి చేసుకున్నారో ఏమో మధ్యాహ్నం 1గంట తరువాత నిందితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అనంతరం కోర్టుకు తరలించారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయ అధ్యాపకునికి ఉత్తమ యంగ్ రీసెర్చర్ అవార్డు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో యానిమేషన్ విభాగానికి చెందిన డాక్టర్ ఉండేల శివకృష్ణా రెడ్డి సైరో (సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనై జేషన్) ఉత్తమ యంగ్ రీసెర్చర్ అవార్డు ను అందుకున్నారు. హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ద్వారా యానిమేటెడ్ వీడియోల నాణ్యతను మెరుగుపరిచే అంశాలపై చేసిన పరిశోధనలకు గాను ఆయనను ఉత్తమ యంగ్ రీసెర్చర్ గా ఎంపికయ్యారని సైరో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ మారుతీ ప్రసాద రెడ్డి తెలిపారు. డాక్టర్ ఉండేల శివకృష్ణా రెడ్డి స్వస్థలం కడప జిల్లా చాపాడు మండలం విశ్వనాథపురం గ్రామం. చెన్నైలోని హిందుస్తాన్ యూనివర్సిటీ, కంప్యూటర్ సైన్స్ విభాగంలో సహాయ ఆచార్యులు డాక్టర్ సత్యదుర్గ మార్గదర్శకత్వంలో పీహెచ్డీ పట్టా పొందారు. ఇప్పటివరకు 10కు పైగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌లో ఆయన పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఇదే అంశం ఇతివృత్తంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా వెలువడిన 52 పరిశోధన పత్రాల్లో ఉండేల శివకృష్ణా రెడ్డి పరిశోధన ఫలితాలు క్రోడీకరించడం గమనార్హం. ప్రస్తుతం విశ్వవిద్యాలయ ప్రజాసంబంధాల అధికారిగా అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బి. జయరామిరెడ్డి, అధ్యాపక బృందం డాక్టర్ ఉండేల శివకృష్ణా రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఎస్టియు డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన డైరీ, క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు కె.శామ్యూల్, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.శంషుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం కడపలోని ఆర్జెడి కార్యాలయం మరియు డీఈఓ కార్యాలయంల యందు ఎస్టియు రూపొందించిన 2026 సంవత్సరపు డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించిన ఆర్జెడి,డీఈవోలు మాట్లాడుతూ అన్ని రకాల జీవోలు, ఉపాధ్యాయ సంబంధ సమాచారంతో కూడిన ఎస్టియు డైరీ ఉపాధ్యాయ లోకానికి బాగా ఉపయోగ పడుతుందని అన్నారు. డైరీలో పొందుపరిచిన అనుబంధ సమాచారం ఉపాధ్యాయులకే కాకుండా మిగిలిన ఉద్యోగులకు కూడా ఉపయోగపడే సమాచారం పొందుపరచడం శుభ పరిణామమన్నారు. అంతేకాక ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమం కోసం ఎస్టియు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామన్నారు. సమస్యల పట్ల,జీవోల పట్ల పూర్తి అవగాహన కలిగిన నాయకులు ఎస్టీయులో ఉన్నారన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎన్.సంగమేశ్వరరెడ్డి, కె.పాలకొండయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇలియాస్ భాష, వేణుగోపాల్ రెడ్డి,కుండా భాస్కర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం,సీనియర్ నాయకులు సురేష్ బాబు, రమణారెడ్డి,బాల గంగిరెడ్డి, చెన్నకేశవరెడ్డి యాస్మిన్ సత్య మరియు సాదిక్ సుదర్శన్ రెడ్డి జయరాం తులసిధర్,జిల్లా కార్యవర్గ సభ్యులు,రీజనల్ కన్వీనర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్

విశాలాంధ్ర- లింగాల : లింగాల తహసీల్దార్ కార్యాలయంలో విశాలాంధ్ర దినపత్రిక నూతన క్యాలెండర్-2026ను తహసీల్దార్ నరేంద్ర అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నరేంద్ర మాట్లాడుతూ "విశాలాంధ్ర పత్రిక ప్రజాస్వామ్యంలో కీలకమైన పాత్ర పోషిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఎప్పటికప్పుడు ముందుంటోంది. గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను సమాజానికి తెలియజేయడంలో విశాలాంధ్రకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నూతన సంవత్సరం క్యాలెండర్ ప్రజలకు కాలగణనతో పాటు అవగాహనను కూడా అందించేలా రూపొందించడంసంతో ఇది అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది" అని తెలిపారు. విశాలాంధ్ర నూతన క్యాలెండర్‌లో ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాలు, జాతీయ పండుగలు, చారిత్రక దినాలు, అవసరమైన సమాచారం పొందుపరిచినట్లు ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పార్వతి, ఆర్ఐ గంగాధర్, విశాలాంధ్ర పాత్రికేయుడు రమేష్, విఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం అభివృద్ధి పనులపై నాయకులకు చర్చలు :ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : తమ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో అభివృద్ధి పనులు గ్రామా పంచాయతీలువారీగా అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. అభివృద్ధి ప్రణాళికలు అధికారుల ద్వారా చర్చలు చర్చలు జరిపామని మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు అభిప్రాయాలపై శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన నివాసం హైదరాబాదులో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు, మల్లికార్జునరెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం, చైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి పూజా శివ యాదవ్ తో కలిసి జరగబోయే అభివృద్ధి పనులతో వారితో చర్చించారు త్వరలో బ్రహ్మంగారిమఠం అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని సత్య గ్రామం అభివృద్ధితోపాటు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధి కూడా చెందాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని ఈ అభివృద్ధి పనులు విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పనులకు శ్రీకారానికి సిద్ధం చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓ ప్లాంట్‌కు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్..

విశాలాంధ్ర-చిట్వేలు : మండల పరిధిలోని కే .కందులవారిపల్లి పంచాయతీ గాంధీ నగర్ నందు పరిశుభ్రమైన నీటిని అందించేందుకు ఆర్ఓ ప్లాంట్ నిర్మాణానికి సోమవారం ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులతో పాటు పరిశుభ్రమైన తాగునీటిని అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పరిశుభ్రమైన నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఓబినేని రంగయ్య యాదవ్, చిట్వేలు మండల టిడిపి యువ నాయకులు రాజుగుంట నరసింహ, జనసేన మండల నాయకులు మాదాసు నరసింహ, ఏదోటి రాజశేఖర్ నాయుడు, నక్కలపల్లి సర్పంచ్ చంద్రమోహన్ నాయుడు, శివ ప్రసాద్ రాజు,నాగయ్య యాదవ్, బొంతల నాగేష్, గొబ్బిళ్ళ చెంగల్ రాయుడు,కొత్తూరు ఈశ్వరయ్య, జనసేన నాయకులు మద్దూరి మన్మధ, యానాది రాజు,సుబ్రమణ్యం యాదవ్, మహేష్ రెడ్డి, చంద్ర, శ్రీను, బండారు మణి మరియు కూటమినాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిపించని కలివికోడి పేరుతో కోట్ల రూపాయలు గోల్ మాల్

- -సమగ్ర దర్యాప్తు చేయాలి సిపిఐ డిమాండ్
- -బినామీ పట్టాలతో కలివికోడి డబ్బులు మటుమాయం
- -హైకోర్టు ,రెవెన్యూ వ్యవస్థలను మోసగించారు.
- -కాసుల వర్షం కురిపించిన ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో ప్రపంచంలోనే అరుదైన కలిగి కోడి నల్లమల ఫారెస్ట్ నందు ఉందని ఆ మండలంలో కొంతమంది సబిదారుల నుండి భూములు తీసుకున్నారని వారికి అరకొరా పరిహారం చెల్లించారని అయితే కొంతమంది చేతివాటం ప్రదర్శిస్తూ నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు సేకరించి ఒకే వ్యక్తి రెండు చోట్ల ఏ విధంగా లబ్ది పొందుతారని వారు ప్రశ్నించారు. సోమవారం సిపిఐ కార్యాలయం జేవిభవన్లో జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ ఇప్పటికే దీనిపైన వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నటువంటి నేపథ్యంలో కొంతమంది అవినీతి అక్రమార్కులు అధికార ఆర్థిక దండలతో కోర్టును ఆశ్రయించి కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి తీసుకున్నారని జరిగినటువంటి అవినీతిలో సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలని ఇంకా మరిన్ని విషయాలు బయటకు వచ్చే పరిస్థితులు ఉన్నాయని మనసులే మాయం చేస్తూ అబ్రకదబ్ర అన్నచందంగా భూములు లేకపోయినా కలివికోడి పేరుతో పోకపోయినా నకిలీలు సృష్టించిన వైనం అనేక ఉన్నాయని ఇప్పటికే వన్య మృగాల పేరుట కలివికోడి పేరుతో హెచ్చిస్తున్న డబ్బు వృధా అవుతుందే తప్ప మరొకటి కాదని కనిపించని కలివి కోడి కోసం కోట్ల రూపాయలు కుమ్మడించడం ఏమిటని అందులో ఇలాంటి అక్రమార్కులు చొరబడి ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తా ఉంటే అరికట్టలేని పాలక ప్రభుత్వాలు అధికార యంత్రాంగం ఏం చేస్తున్నాయని వారు ప్రశ్నించారు. కలివికోడి దందా అంతా ఇంతా జరగలేదని అందుకే ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టి రెవిన్యూ హైకోర్టును తప్పుదోవ పట్టించిన అక్రమార్కుల పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. వారు డిమాండ్ చేశారు. ఈ సమస్య అధికారులు పట్టించుకోకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ నాయకులు ఏసన్న పాల్గొన్నారు.

హోటల్స్ బేకరీలపై ఆకస్మిత తనిఖీలు : ప్రజా వైద్యాధికారి సొదాగిరి రమేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని హెటల్లు, బేకరీలపై ఆకస్మిత తనిఖీలు నిర్వహించినట్లు ప్రజా వైద్యాధికారి సొదాగిరి రమేష్ తెలిపారు. కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హరిత తో కలిసి సోమవారం నగరంలో నీ బేకరీలు హెటల్లు పై తనిఖీలు నిర్వహించామని తెలిపారు. నూతన సంవత్సరంగా అనేకమంది ఎటువంటి పరిమిషన్ లేకుండా. బేకరీలు నిర్వహించకూడదని తెలిపారు. ఎవరైనా నాణ్యత లేకుండా, అపరిశుభ్రంగా ఉన్నట్లయితే అటువంటి హెటల్స్ బేకరీలపై చర్యబరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నూతన సంవత్సర సందర్భంగా ఎంతోమంది కేకులు సంబంధించిన మెటీరియల్ అందుబాటులో ఉంచారని వాటిని సున్నంగా పరిశీలించామని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందకుండా నాణ్యమైన సరుకు ప్రజలకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు, సానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పుట్టినరోజున రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్. డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు. శ్రేయోభిలాషులు. పోరుమామిళ్ల ప్రభుత్వ హాస్పిటల్ నందు. రోగులకు పండ్లు. బ్రెడ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. రాళ్లపల్లి నరసింహులు. పోరుమామిళ్ల వైస్ ప్రెసిడెం టు .బిసి నాయకులు . ఎం.గురప్ప. పోరుమామిళ్ల గ్రామపంచాయతీ వార్డు నెంబర్లు హుస్సేన్ పీరా. నాయబ్ రసూల్. గురయ్యా. మనీ. రవిచంద్ర రెడ్డి. పుల్లారెడ్డి. సుబ్రహ్మణ్యం.ఎస్సీ సెల్ కార్యదర్శులు కె బాబు. లక్కినేని ఓబయ్య జాన్సన్. రమణ. ప్రభాకర్. ఇంకా. అభిమానులు శ్రేయోభిలాషులు. కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఆ తర్వాత మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్. రాళ్లపల్లి నరసింహులు. మాజీ ఉపసర్పంచ్. పోరుమామిళ్ల. వార్డు నెంబర్లు. హుస్సేన్ పీరా. గురప్ప. వారు మాట్లాడుతూ. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా . పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో. రోగులకు .పండ్లు .బ్రెడ్లు. ఇవ్వడం జరిగిందని నాగార్జున రెడ్డి గారు ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు.

మండల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి :ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - నందలూరు: మండల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని మండల అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కె ఆర్ ఎం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధి కొరకు ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఉద్యానవనం అనేది ప్రజల కోసం అయి ఉండాలి గాని చాపల కోసం కాదు. ఎందుకంటే ఉద్యానవనం అనేది చెరువులో కట్టారు దాని కోసం 40 లక్షల నిధులు దుర్వినియోగం అయినట్టుగా వైస్ ఎంపీపీ అనుదీప్ వాపోయారు అలాగే దానిమీద జడ్పీ సీఈవో గారు వచ్చి స్వయంగా విచారణ చేయవలసిందిగా మనవి అని సభ ముఖంగా తెలిపారు. ఎంపీటీసీలు మరియు కోఆప్షన్ నెంబర్ కలిసి వారి యొక్క గౌరవ వేతనం గత నాలుగు సంవత్సరాల నుంచి ఇవ్వలేదని ఎంపీడీవో కి ఎంపీపీ కి విన్నవించుకున్నారు .అనంతరం ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన సమావేశంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వాళ్లు చెప్పిన పనులు చేయనందువల్ల వాళ్లు కు వచ్చే సమావేశాని కల్లా పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేశ్వరి, ఎంపీడీవో కె ఆర్ ఎం ప్రసాద్, వైస్ ఎంపీపీ లు తుమ్మల భావన శ్రీధర్, అనుదీప్, మండల కో ఆప్షన్ సభ్యులు కలీం, ఎంపీటీసీలు రమేష్ రెడ్డి, మోదుగుల సుబ్బమ్మ, పునగాని వెంకటసుబ్బమ్మ, సోమిశెట్టి సునీత, సర్పంచులు అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, గీతాల నరసింహారెడ్డి, మోడపోతుల రాము, యానాది, విజయకుమార్, అధికారులు పాల్గొన్నారు.

హిందూ సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

విశాలాంధ్ర-రామాపురం : హిందూ సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని శ్రీ కమలానంద సరస్వతి స్వామి అన్నారు. సోమవారం రామాపురంలో హిందూ సమ్మేళనం పెద్ద ఎత్తున చేపట్టారు. విశ్వహిందూ పరిషత్ నేతలు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. హిందూ సమాజాన్ని పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్వామీజీ చెప్పారు. హిందూ దేశంలో ప్రతి ఒక్క హిందువు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి స్థానిక సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి విశ్వహిందూ పరిషత్ సభ్యులైన వీరారెడ్డి దామోదర నాయుడు భాస్కర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి వెంకటరమణ తదితరులతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

రాయచోటి పై రాజకీయ కక్ష వద్దు

జిల్లా కేంద్రం మార్పు పై నిరసనలు, రాజీనామాలు.

తీవ్ర అసంతృప్తితో రాయచోటి వాసుల ఆందోళన

విశాలాంధ్ర రాయచోటి : అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మదనపల్లికి మార్చడంపై రాయచోటిలో నిరసన జ్వాలలు రగిలాయి. ర్యాలీలతో పాటు పలువురు పదవులకు రాజీనామాలు చేశారు. మూడున్నరేళ్ళుగా జిల్లా కేంద్రంగా ఉండి పలు భవనాలకు స్థలాలు, నిధులు సమకూర్చుకొని,జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని పరిపారన సాగుతున్న తరుణంలో ఇప్పుడు జిల్లా కేంద్రాన్ని మార్చడం ఇక్కడి ప్రజలకు అన్యాయం చేయడమేనన్నారు. రాయచోటిపై రాజకీయ కక్ష సాధించవద్దని కోరుతూ కొందరు పదవులకు రాజీనామా చేస్తూ మాట్లాడారు. జిల్లా కేంద్రాన్ని మార్పు చేయడం ద్వారా రాయచోటి వాసులకు తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా ప్రజాధనం కూడా వృధా అవుతుందన్నారు.జిల్లా కేంద్రాన్ని మార్చకుండా కొనసాగించాలని ఆందోళన వ్యక్తం చేశారు.

మహా ర్యాలీ

రాయచోటి జిల్లా కేంద్రాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ పట్టణంలోని శివాలయం చెక్ పోస్ట్ నుంచి నేతాజీ సర్కిల్, జామియా మసీదు సర్కిల్, గాంధీ బజార్, వైయస్సార్ సర్కిల్ ల మీదుగా బంగ్లా సర్కిల్ వరకు మహా ర్యాలీ చేశారు.

"మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు " పెద్ద ఎత్తున నినాదాలు.

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని తొలగింపు నిరసనగా రాయచోటిలో మొదలైన రాజీనామాల పర్వం మొదలైంది. రాయచోటి పట్టణంలో 22వ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ పదవులకు పోలంరెడ్డి దశరథ రామిరెడ్డి, అయిదవ వార్డు కౌన్సిలర్ పోలంరెడ్డి విజయమ్మ లు రాజీనామా చేశారు. 20 వ వార్డు కౌన్సిలర్ మదన్ మోహన్ రెడ్డి జిల్లా కేంద్రం రాయచోటిని మార్పుకు నిరసనగా పలువురు కౌన్సిలర్లు రాజీనామా చేసి నిరసన

తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకొని వెనుకబడిన రాయచోటికి అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి

చేశారు.మరొకసారి తమ నిర్ణయాన్ని పునరాలోచిన చేసుకోవాలని కూటమి ప్రభుత్వానికి కౌన్సిలర్ లు విజ్ఞప్తి చేశారు.

మాజీ సైనికుడిపై రియల్టర్ల దాడి

భూమి ఆక్రమించుకునేందుకు ప్రణాళిక

ప్రాణహాని ఉందంటూ మాజీ సైనికుడు లక్ష్మిప్రసాద్ రెడ్డి ఆవేదన

విశాలాంధ్ర- మదనపల్లె : దేశ భద్రత కోసం సరిహద్దులో 17 ఏళ్ల పాటు సేవలు అందించిన మాజీ సైనికుడిపై రియల్టర్లు దాడి చేసి చితకబాదారు. మాజీ సైనికుడు భూమిని ఆక్రమించుకునేం దుకు ప్రణాళిక రచించారు. అయితే పోలీసులు సైతం మాజీ సైనికుడికి న్యాయం చేయకుండా కేసు నిర్వీరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో బాధితుడు మాజీ సైనికులతో కలిసి సోమవారం మదనపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పీలేరుకు చెందిన నేను భారత సైన్యంలో 17 ఏళ్ల పాటు సేవలు అందించి రిటైర్ అయ్యానన్నారు. తనకు పీలేరు మండలం, బోడుమల్లవారిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 658/1ఎ లో పూర్వీకుల నుంచి సంక్రమించిన 1.27 ఎకరాల భూమి ఉందన్నారు. అయితే తన భూమి పక్కనే రియల్టర్లు లక్ష్మీప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మహేష్ గుప్తా లు వేరే వాళ్ళ భూమి కొని, తమ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారన్నారు. తాను తన మామ మహేశ్వర్ రెడ్డి అక్రమణను అడ్డుకోబోతే 25వ తేది తమపై దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టారన్నారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు రెడ్డెప్పరెడ్డి, దామోదర్ రెడ్డి, సుబ్బరాయుడు, జనార్ధన్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీపతి, రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్ కమ్ హ్యాకథాన్ పై ప్రత్యేక శిక్షణ తరగతులు

విశాలాంధ్ర -మదనపల్లె: మిట్స్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం విద్యార్థుల కోసం ఎథికల్ హ్యాకింగ్, సైబర్ సెక్యూరిటీపై వారం రోజుల పాటు హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్ కమ్ హ్యాకథాన్ కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడకు చెందిన సుప్రజ టెక్నాలజీ ఫౌండర్ సంతోష్.సి, మెంటర్ హఫీద్, సెక్యూరిటీ అనలిస్టులు కృష్ణ కుమార్, డీఎస్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తాలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంతోష్.సి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనే లక్ష్యంతో ఎథికల్ హ్యాకింగ్, సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఎంతో కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు ముత్తరసు, ఎమ్.ఫాతిమా బేగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల సహాయవాణి 1098 గోడ పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇబ్బందుల్లో ఉన్న పిల్లలకు సహాయం అవసరమైనప్పుడు ఏ పిల్లవాడైనా లేదా ఆందోళన చెందిన పెద్దైనా 1098కు డయల్ చేయవచ్చునని డి ఆర్ ఓ మరియు ఇన్‌చార్జ్ జెసి ఎం. విశ్వేశ్వర నాయుడు తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోన్న బాలల సహాయ వాణి 1098 గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ బాలల సహాయవాణి 1098 అనేది భారతదేశంలో 24 గంటలు, 365 రోజులు అందుబాటులో ఉండే ఉచిత అత్యవసర టోల్ ఫ్రీ సేవ అని,ఇబ్బందుల్లో ఉన్న పిల్లలకు సహాయం అవసరమైన ప్పుడు ఏ పిల్లవాడైనా లేదా ఆందోళన చెందిన పెద్దైనా 1098కు డయల్ చేయవచ్చునన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ, మహిళా సాధికారిత అధికారి పి. రమాదేవి మాట్లాడుతూ ..."బాల్య వివాహ ముక్త భారత్" అభియాన్ దేశవ్యాప్తంగా బాల్య వివాహాలను నిర్మూలించడానికి చేపట్టిన జాతీయ కార్యక్రమమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేశారు.

పాడి రైతులకు దాణా పంపిణీ :రాష్ట్ర కార్యదర్శి మహేష్ నాయుడు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని ముదుంపాడు గ్రామపంచాయతీ సోమవారం పశు సంవర్ధక శాఖ డాక్టర్ రవి కుమార్,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మండల అధ్యక్షులు రమేష్ నాయుడు రైతులకు దాణాను పంపిణీ చేశారు.50 శాతం సబ్సిడీతో 450 బస్తాల దాణను పాడి రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పాడి రైతుల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పశు పోషణ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి,రైతులకు అవసరమైన సబ్సిడీలు, సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్ర మోహన్,జిల్లా రైతు సంఘం నాయకులు అమ్మనాయక్, జనసేన విరమహిళ రెడ్డి రాణి,రెడ్డిచర్ల సిద్దయ్య,టీడీపీనాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా జరుగుతున్న అయ్యప్ప నాయిని చెరువు సర్వే పనులు :తాహసిల్దార్ శివకుమార్

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పట్టణంలోని అయ్యప్పనాయిని చెరువు సర్వే పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు పీలేరు తాహసిల్దార్ శివకుమార్ తెలిపారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు అయ్యప్ప నాయిని చెరువులు సుందరీకరణ చేస్తామని చెరువు పరిశీలన అనంతరం చెరువును సర్వే చేయాలని తాహసిల్దార్‌ని శనివారం పీలేరు పర్యటనలో ఆదేశించడంతో వెంటనే స్పందించిన తాహసిల్దార్ పీలేరు మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మురుగయ్య, మండల సర్వేయర్ రెడ్డిశేఖర ఆధ్వర్యంలో వీఆర్‌ఓలు,గ్రామ సర్వేయర్లతో టీంను ఏర్పాటు చేసి సర్వే చేయమనడంతో సోమవారం గ్రీవెన్స్ డే అనంతరం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సిబ్బంది ఇరిగేషన్ వారితో సంయుక్తంగా చెరువు విస్తీర్ణం దురాక్రమణ స్థలం గుర్తించడంలో నిమగ్నం అయ్యారు. సాయంకాలం నాలుగు గంటల సమీపంలో తాసిల్దార్ శివకుమార్ చెరువు సమీపంలో సర్వే పనులను సమీక్షించారు. చెరువు చుట్టుపక్కల ఉండే ప్రాంత ప్రజల ఒత్తిళ్లకు తలొగ్గకుండా చెరువు విస్తీర్ణం, దురాక్రమణ ప్రాంతాన్ని గుర్తించి నిక్కచ్చిగా హద్దులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. చెరువుకు సంబంధించిన మ్యాపు రికార్డులను పరిశీలించారు. ఈ సర్వేలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురగయ్య, మండల సర్వేయర్ రెడ్డి శేఖర, పీలేరు వీఆర్వోలు రెడ్డి శేఖర, కళ్యాణి, ప్రసాద్, బోడుమల్లువారిపల్లి విఆర్వో సిద్దు, సచివాలయం వీఆర్వోలు రమేష్ బాబు, బాలకృష్ణ, వినోద్, రవి, జెస్విని, ఇరిగేషన్ ఎఇ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీ హిల్స్ లో కంపు కంపు

విశాలాంధ్ర -బి. కొత్తకోట : ప్రముఖ పర్యాటక కేంద్రమైన హర్సిలీ హిల్స్ లోచెత్తాచెదారం నిండిపోయి కంపు కొడుతుంది ఎప్పుడు పర్యాటకులతో కలకలాడుతున్నహిల్స్ ఎక్కడ చూసినా కుళ్ళిన పదార్థాలు చెత్తలతో కంపు కొడుతుంది ఫారెస్ట్ గెస్ట్ హౌస్ గేట్ ఎదురుగా కొన్ని రోజులుగా చెత్త వేయడంతో అక్కడే కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లుతుంది వచ్చిన పర్యాటకులు కంపుతో విసుకు చెందుతున్నారు చెత్తతో నిండిపోయి కంపు కొడుతున్న అధికారులు పట్టించక పోవడంతో పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కుళ్ళిన చెత్తను తొలగించి కొండపైన పరిశుభ్రత పాటించాలని పలువురు కోరుతున్నారు.

మదనపల్లికి అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం :సిపిఐ నాయకులు విమర్శ

విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లి జిల్లాగా ప్రకటించాలని సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టియు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు టీ కృష్ణప్ప,సాంబ శివ,మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మదనపల్లిని జిల్లా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మదనపల్లి జిల్లా కేంద్రం గా మదనపల్లి తంబళ్లపల్లి పుంగనూరు పీలేరు నాలుగు నియోజకవర్గాలతో కలిపి మదనపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని,కానీ నేడు మదనపల్లి జిల్లా చేయడం లేదని, అన్నమయ్య జిల్లానే కొనసాగుతుందన్నారు.నాలుగు నియోజకవర్గాలతో కలిపి మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటించాలని పోరాటాలు జరిగినప్పటికీ నేడు కూటం ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం మదనపల్లికి తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. మదనపల్లిని నాలుగు నియోజకవర్గాలతో కలిపి మదనపల్లి జిల్లాగా ప్రకటించకపోతే పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కారయదర్శి రెడ్డి శేఖర్, పట్టణ కార్యదర్శి మాధవ్ పాల్గొన్నారు.

పిల్లల కోసం తల్లిదండ్రుల నిరీక్షణ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: స్థానిక ఏపీ ఉర్దూ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలోకి అనుమతి ఇవ్వక పోవడంతో ప్రధాన గేటు వద్దే తల్లిదండ్రులు ఉండి పోవాల్సి వచ్చింది. ఆదివారం తమ పిల్లలను కలిసి వెళ్లామని సదూర ప్రాంతాల నుంచి వచ్చామని, అయితే పాఠశాల యాజమాన్యం లోనికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వక పోవడంతో ప్రధాన గేటు వద్దే నిరీక్షించాల్సి వచ్చిందని, విద్యాలయంలోకి వెళ్లకనే తమ ప్రాంతాలకు వెనుదిరగాల్సి వచ్చిందని రాయచోటి, సుండుపల్లెకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు అహమద్ బాషా, ఖాదీరూన్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ప్రతి మాసం రెండవ శనివారం మాత్రమే పిల్లలను కలిసేందుకు తల్లిదండ్రులకు అనుమతి ఉందన్నారు. ఇటీవల రాష్ట్రంలో ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్నాయని, భద్రత నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనలను అమలు చేస్తున్నా మన్నారు. పాఠశాలలో 800 మంది పిల్లలు ఉన్నారని ప్రతి ఆదివారం తల్లిదండ్రులు పాఠశాలకు వస్తే ఎవ్వరు వస్తున్నారో కూడా పసి కట్టలేని పరిస్థితి ఉందన్నారు రెండవ శనివారం ఉపాధ్యాయ బృందం మొత్తం పాఠశాల ఆవరణలో నిఘాలో ఉంటామని, తద్వారా పిల్లలకు భద్రత ఉంటుందన్నారు.- **నవమల్లిక, ప్రిన్సిపాల్, ఏపీ గురుకుల బాలికల ఉర్దూ పాఠశాల, వాల్మీకిపురం**

చెడు అలవాట్లకు దూరంగా ఉండండి : సిఐ రాఘవరెడ్డి

విశాలాంధ్ర -వాల్మీకిపురం: ప్రస్తుత సమాజంలో చోటు చేసుకుంటున్న సంఘటనల నేపథ్యంలో విద్యార్థులు ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర వాటికి దూరంగా ఉండాలని స్థానిక సీఐ రాఘవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో చెడుమార్గాలు, బాల్య వివాహాలపై విద్యార్థినిలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సంఘటనలు జరుగుతు న్నాయని, మనం చూస్తూనే, ఉన్నామని, ఈ నేపథ్యంలో చెడు మాటలు వినడం, చెడుమార్గాలను అనుసరించడం వలన వచ్చే అనర్థాలను వివరించారు తల్లిదండ్రులు మీ కోసం పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని బాగా చదువుకుని విద్యలో ఉన్నతంగా రాణించాలన్నారు. తదుపరి రామాయణం, మహాభారతం గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలికిరి ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ లక్ష్మీప్రసాద్

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. కొత్త భవనం మాత శిశు రక్షణ కోసం అని,ఓ పి డి బ్లాక్,వార్డులను పాత ఆసుపత్రి భవనంలోకి వీలైనంత తొందర్లో మార్చమని ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు.ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ మరియు డైట్ రికార్డులను తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ వైద్యసేవను మెరుగుపరచమని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్, డాక్టర్ శశికుమార్ రాజు,డాక్టర్ ఆశాలత, డాక్టర్ వెంకటేష్ డాక్టర్ అన్వేష్ ,ఇంచార్జ్ హెడ్ సిస్టర్ వనజమ్మ,ఫార్మసిస్ట్ నవీన,రేడియోగ్రాఫర్ వెంకటరమణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కన్నెకుంట ఎస్టీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణ పరిసర ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు పిచ్చిమొక్కలను,కంప చెట్లను తొలగించి పరిశుభ్రం చేసి కొత్తగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించి విలువైన మందులను ఉచితంగా అందజేశారు.మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ వారం రోజుల పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి యశోధర,వై నరసింహమూర్తి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ, ప్రెసిడెంట్ ఎం చంద్రమోహన్ రాజు, సెక్రటరీ ఆర్ చంగల్ రెడ్డి,ట్రెజరర్ నిరంజన్, సభ్యులు జి యశోధర, రాజేశ్వరి, లక్ష్మిదేవి, వెంకటసుబ్బమ్మ,పొత్తపి సుబ్రమణ్యంరెడ్డి, మల్లిఖార్జునశెట్టి, స్థానిక పెద్దలు అంజయ్య, గడ్డం రత్నం, తిరుపతి శివ, పెట్లూరి ఈశ్వరయ్య, ఎనుగుల రాజేష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వైత గురుకులం విద్యార్థుల ప్రతిభ

ద్వితీయ స్థానంలో నిలిచిన బాలురు,బాలికల జట్లు

విశాలాంధ్ర-గాలివీడు: పులివెందులలోని గురుకులం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్-14 ఖోఖో విభాగం రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వైత గురుకులం పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న బాలురు మరియు బాలికల జట్లు ఖోఖో విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. బి. ఇంద్రసేన విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కే. కిరణ్ కుమార్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఈ విజయానికి కీలక పాత్ర పోషించిన పీఈటీ నిమిలతను అభినందించారు.

స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర -కలసపాడు: చిన్ననాటి నుండే నైతిక విలువలు అలవర్చుకోవాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ సలహాదారులు చెముదూరి వీరాస్వామి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల ప్రదాన కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో "విద్యార్థులకు - వివేకానందుడి బోధనలు" పై చైతన్య సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందుడి వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అనంతరం 144 మంది బాలికలకు విజయానికి మార్గం, స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు మహబూబ్ చాంద్, గురులక్ష్మి, అమరావతి, సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి :ఎంపీపీ మేడా

విశాలాంధ్ర - నందలూరు: క్రీడలు విద్యార్థుల జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ సంస్థ 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు వేపగుంట శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడల పట్ల మక్కువతో, ఏకాగ్రతతో లక్ష్యాన్ని సాధనకు కష్టపడి పనిచేస్తే, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కలీం,తుమ్మల భావన శ్రీధర్,అనుదీప్ జయసింహ, కొండూరు రమేష్ బాబు, గీతాల నరసింహారెడ్డి, గుణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ జన గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి :బిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

విశాలాంధ్ర- మదనపల్లె : బీసీ కులగణన చేపట్టి, బీసీ జన గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన బీసీ ప్రతిఘటన నిరసన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీచందు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కులాల ధామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. కాక కాలేల్కర్, బి.పి మండల్, మురళీధర్ రావు కమిషన్ సిఫార్సులు 52 శాతం పైగా బీసీలకు వాటా రావాలని రిపోర్ట్ ఉన్నా ఇంతవరకు అమలు జరగకపోవడం రాజకీయ కుట్రలో భాగమేనని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసులు, సిపిఐ నాయకులు సాంబ, ఏఐటీయూసీ ముబారక్, వాల్మీకి సంఘం పులి శ్రీనివాసులు, వడ్డెర సంఘం కృష్ణయ్య, బీసీ ఆటో యూనియన్ నాయకులు, రాఘవేంద్ర యాదవ్, విద్యార్థి సంఘం నాయకుడు ఉత్తన్న, రజక సంఘం నాయకులు ఎస్కే రెడ్డప్ప, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, పౌరహక్కుల సంఘం నాయకుడు నాగేశ్వరరావు, బహుజనసేన నాయకులు జయశంకర్, భాను ప్రకాష్, మావిళ్ళ వెంకటేష్, సొట్ట రెడ్డి శేఖర్, కుప్పం శివకుమార్, గాంధీపురం లారా, పెద్ద ఎత్తున మహిళా నాయకులు పాల్గొన్నారు.

61 లక్షల విలువైన ఎర్రచందనం స్వాధీనం - ఇద్దరు స్మగ్లర్ల అరెస్ట్ : జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి

విశాలాంధ్ర రాయచోటి : అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్ల ఆటకట్టించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున వీరబల్లి మండలంలో నిర్వహించిన మెరుపు దాడిలో ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు స్మగ్లర్లతో చేతులు కలిపి కొందరు స్థానికులు ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో, రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష? మోహన్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో వీరబల్లి మండలం, కురవపల్లి-ఉప్పరపల్లి రోడ్డులోని దేవదాశి చెరువు వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు విలువ: సుమారు రూ. 61,70,000/- (అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది). ఒక కారు మరియు ఒక మోటార్ సైకిల్. 1. ఉప్పుతోళ్ల చంద్ర మోహన్ (38): అన్నమయ్య జిల్లా, గడికోట గ్రామం. 2. రమేష్ వట్టన్ (38): తమిళనాడు రాష్ట్రం, వేలూరు జిల్లా.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో వీరబల్లి మండలానికి చెందిన ఇద్దరు, రాయచోటి మండలానికి చెందిన ఒకరు, పరారీ లో ఉన్నారని, పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ఎర్రచందనం స్మగ్లింగ్ సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసి ఈ కేసును ఛేదించిన రాయచోటి రూరల్ ఇన్ స్పెక్టర్ ఎస్.కె. రోషన్, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ టి.వి. కొండారెడ్డి, వీరబల్లి ఎస్.ఐ సుస్మిత, టి.సుండుపల్లి ఎస్.ఐ హుస్సేన్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

అశ్వేత్ నాయుడు మృతికి ఘన నివాళి:యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలో నిసాయన్నగారిపల్లెకు చెందిన తిరుపతి సురేష్ రెసిడెన్సీ అధినేత మాలేపాటి అశ్వేత్ నాయుడు మృతదేహానికి యర్రపురెడ్డి అజయ్ రెడ్డి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మీరుతో పాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

వైకుంఠ ఏకాదశికి వెంకన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిన్నబిడికిలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మహేష్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలను చప్పిడి అన్నాతమ్ముళ్లు ఏర్పాటు చేయించినట్లు ఆలయ నిర్వహకులు టిడిపి నాయకులు రెడ్డినాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుర్ర నాయక్, ప్రవీణ్ కుమార్ నాయక్, జనసేన విరమహిళ రెడ్డి రాణి టిడిపి సీనియర్ నాయకులు రెడ్డి నాయక్,జయరాం నాయక్,ఆనంద నాయక్, రెడ్డిచర్ల సిద్దయ్య, భక్తులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు : రమేష్ నాయుడు

విశాలాంధ్ర - సుండుపల్లె : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పరిష్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా వెలసిన శివాలయం విరూపాక్ష స్వామి అభిషేకాలు, ప్రతేక పూజలో తెదేపా మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు, పాల్గొన్నారు.అనంతరం దేవాలయ అర్చకులు ఆశీర్వదించారు.తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

జ్యువెలరీ షాపు ప్రారంభం

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రంలో అఫ్రా జ్యువెలరీ షాపును ఎస్సై ఎస్ కే యం హుస్సేన్ ప్రారంభించారు. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని కూడలే వద్ద పీలేరు రహదారిలో రిబ్బన్ కట్ చేసి షాపులు ప్రారంభించారు. మండల అభివృద్ధిలో భాగంగా ఇలాంటి షాపులు మరెన్నో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మండల ప్రజలకు నాణ్యమైన బంగారాన్ని విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సయ్యద్ మస్తాన్, వైకాపా నాయకులు రహమాన్ ఖాన్, జనసేన వీర మహిళా రెడ్డి రాణి, సలీం, మున్నా, రెడ్డి భాష రఫీక్ పాల్గొన్నారు.

ఉత్తర ద్వారాన శ్రీరాముని దర్శించండి

విశాలాంధ్ర -నందలూరు: నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ అరవపల్లి, శ్రీ కోదండ రామా నగర్, నందు వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లను చేయుచున్నారు,కావున పురప్రజలు శ్రీ సీతా,రామ,సమేత లక్ష్మణ.హనుమంత, స్వామివార్లను దర్శించి వారి కృపకు పాత్రులవుతారని శ్రీ కోదండ రామస్వామి ఆలయ కమిటీ పేర్కొంది.

శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంలో వైకుంఠ వాకిళ్లు ఏర్పాటు

విశాలాంధ్ర-నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన, చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంలో ఈనెల 30 వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి కోసం ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ వాకిళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఉత్తర ద్వారం నుండి వైకుంఠవాకిళ్ల ద్వారా భక్తులు వెళ్లి సౌమ్య స్వామిని దర్శించుకోవడం జరుగుతుందని అన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు స్వామివారికి లక్ష తులసి అర్చన, ప్రత్యేక పూజలు ఉంటాయని అన్నారు. ఆయా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పంచాయతీ పన్నులు స్వర్ణపంచాయితీ యాప్ లో వసూలు చేయాలి

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: గ్రామపం చాయతీలలో పన్నుల వసూలపై దృష్టి సారించాలని ఎంపీడీవో ప్రతాప్ రెడ్డి కార్యదర్శులను ఆదేశించాడు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతోసమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఏ పన్నులు అయినా స్వర్ణ పంచాయతీ యాప్‌లో వసూలు చేసి ఆన్లైన్ రసీదు అందజేయాలని కార్యదర్శిలకు సూచించాడు. పాత మాన్యువల్ పద్ధతికి స్వస్తిపాలకాలని అన్నాడు.గ్రామాలలో మౌలిక వసతులైన తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యం పై శ్రద్ధ చూపి వసతులు కల్పించాలన్నారు. వీటిపై గ్రామాల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నాడు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీ-ఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయా లన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-రామాపురం: రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. రామాపురంలో సోమవారం మండల నాయకులు కార్యకర్తలుతో భారీగా ర్యాలీ నిర్వహించి మూడు రోడ్లు కుండలి వద్ద నిరసన తెలియజేసి రోడ్డుపై టైర్లతో మంటలు వేసి మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అంటూ వినాదాలు నిర్వహించారు ఈ ర్యాలీ మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి స్వగృహం నుంచి పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాయచోటి అన్నమయ్య జిల్లాను కేంద్రంగా చేసి పరిపాలన సాగిస్తున్నారని అందరికీ అందుబాటులో ఉన్న అన్నమయ్య జిల్లా రాయచోటిని జిల్లా కేంద్రం చేశారని ఈ జిల్లాను మదనపల్లిలో కలపడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలను కలిపే ముందు ప్రజా వేదికలను సమాచారాన్ని ప్రజల నుండి సమాచారాన్ని సేకరించాలని ఏం లేకుండా మదనపల్లి జిల్లాగా ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దృష్టికి యువ నాయకులు, మంత్రినారా లోకేష్ దృష్టికి ఈ విషయం తీసుకొని వెళ్ళి అన్నమయ్య జిల్లా వుంచడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి నాగబాసిరెడ్డి రమేష్ రెడ్డి ఉప సర్పంచ్ మహబూబ్ బాషా మండల ఎంఎల్ వెంకట్రాంరెడ్డి నాగభూషణ్ రెడ్డిసహదేవ రెడ్డి రేఖంబ్రదర్స్ ప్రతీప్ కుమార్ రెడ్డి బయారెడ్డి మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ అజం వినోద్ కుమార్ రెడ్డి మాజీ జడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి హరి ప్రసాద్ భూత్ ఇంచార్జ్ చిట్టిరెడ్డి తిమ్మారెడ్డి వెంకట్రాం రాజుసుధాకర్ రామానుజుల రెడ్డి ధన లోకేష్ అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం విశాలాంధ్ర: రమణారెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: విశాలాంధ్ర వాస్తవాలకు ప్రతిరూపమని ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బి రమణారెడ్డి కొనియాడారు. వేంపల్లిలో సోమవారం ఉషాకిరణ్ పాఠశాలలో విశాలాంధ్ర దినపత్రి రూపొందించిన 2026 నూతన కేలండరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాయడంలో విశాలాంధ్ర దినపత్రిక దిట్ట అన్నారు. అలాగే కాలమానం ప్రకారం కేలండరు కూడా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో విలేకరి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వం విఫలం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో 2025 సంవత్సరం విఫల సంవత్సరముగా తయారు కావడం దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2025వ సంవత్సరంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక విధాలుగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ అదః పాతాళానికి పడిపోయింది. ఒక డాలర్ విలువ రూ 91.04. దీనివలన భారతీయ విద్యార్థులకు విదేశీ విద్య భారమైంది.భారత్ దిగుమతులపై ఆర్థిక భారం పడింది. పొరుగు దేశం, మిత్ర దేశం అయినటువంటి బంగ్లాదేశ్లో మోడీ పాలనలో అక్కడ ఉన్న హిందువులపై దాడులు జరగడం, వారు అభద్రతాభావం లో ఉండిపోవడం దురదృష్టకరమన్నారు. ఈ విధంగా ఏ కోణంలో చూసిన 2025 వ సంవత్సరం మోడీ పాలనలో విఫల సంవత్సరంగా తయారైంది. కనీసం 2026 నూతన సంవత్సరమైనా సఫల సంవత్సరం కావాలని ఆశిద్దామని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, నాగరాజు, ఐచర్ రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేయండి

బీజేపీ నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ అన్నారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ ను సోమవారం ఆయన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించారు. అనంతరం శ్రీశైలం దేవస్థానం ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని, రాజంపేట మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా మురికి కాలువలు, రోడ్లు అనేక వీధుల్లో చెత్తాచెదారం రోడ్లపైనే వేయడం జరుగుతుందని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాలిటీ సమస్యలపై కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వి. వినయ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, జయ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి :ఏఐటియూసి

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యుత్ సంస్థను నమ్ముకుని గత పది 15 సంవత్సరాల పనిచేస్తున్న మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ మీటర్ రీడర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా నగర కార్యదర్శి మద్దిలేటి మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గఫార్ బాషా లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఒకపక్క ప్రజలు మరోపక్క ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు వద్దంటున్న పాలక ప్రభుత్వాలు మీనవేశాలు లెక్క వేస్తూ కమిషన్లకు కక్కుర్తి పడటం మూలంగా మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కోల్పోతున్నారని ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్ కు వేతనాలు పీస్ రేటు కాకుండా ఎగ్రో పద్ధతిలో వేతనాలు చెల్లించాలని అనే దఫాలుగా విజ్ఞతలు నిరసనలు తెలియజేసినప్పటికీ యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ యూనియన్ కార్యదర్శి కిరణ్ కుమార్ ఉపాధ్యక్షులు రమణ సహాయ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మీనారాయణ కోశాధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యులుగా ఆచార్య టి రామప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖ ఆచార్యులు తప్పెట రామప్రసాద్ రెడ్డి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని విదేశీ భాషలు, భాషాశాస్త్రం విభాగానికి చెందిన పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యులుగా నియమితులయ్యారు.ఆచార్య రామప్రసాద్ రెడ్డి గతంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మద్రాస్ విశ్వవిద్యాలయం,కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం,రాయలసీమ విశ్వవిద్యాలయం, కృష్ణా విశ్వవిద్యాలయం, శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయం అలాగే వివిధ స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాల తెలుగుశాఖలకు పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యులుగా నియమితుల య్యారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,బెంగుళూరు విశ్వవిద్యాలయం,ద్రావిడ విశ్వవిద్యాలయం,శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, మద్రాస్ విశ్వవిద్యాలయం కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది నియామక సభ్యులుగా (బి.వో.ఎ) కూడా గతంలో నియమితులయ్యారు. బివోయస్ సభ్యులుగా నియమితులైన ఆచార్య రామప్రసాదరెడ్డిని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ ,వివిధ శాఖల ఆచార్యులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

బిటెక్ రవి అంటే బోగస్.. ఆయన మాటలు కూడా అంతే బోగస్

- ఏడాది ఆరంభంలోనే ముగ్గురాయి దోపిడీ - నాటి నుండి నేటి వరకు ఇసుకనూ వదల్లేదు - బిటెక్ రవి వ్యాఖ్యలపై అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి వ్యాఖ్యల పట్ల కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన పేరు ముందుండేది బోగస్ ఆయన మాటలు కూడా అంతే బోగస్ అన్నారు. ఏడాది పాలన సంతృప్తిని ఇచ్చిందని బీటెక్ రవి ఏ విధంగా చెబుతున్నారో తనకుగానీ ప్రజలకు కానీ అర్థం కాలేదన్నారు. 2025 సంవత్సరం ఆరంభంలోనే సంక్రాంతి నాటికి సుమారు 10 కోట్లు విలువైన ముగ్గురాయిని రాత్రికి రాత్రే తస్కరించిన ఘనత బీటెక్ రవికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. అలాగే నాటినుండి నేటి వరకు ఇసుకను తవ్వుకుంటూనే అక్రమ రవాణా సాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు సమస్యలను లేవనెత్తడం సహజమన్నారు. కానీ సమస్యలు వివరిస్తే పరిష్కరించకుండా నాలుగు దశాబ్దాల చరిత్ర అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం మంచిది కాదన్నారు. 18 నెలల కాల వ్యవధిలో ఇంతవరకు కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక నిర్వహణ ఖర్చులు ఎక్కువ కావడంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు అందించాలన్న సంకల్పంతో సుమారు రూ.480కోట్ల వ్యయంతో వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పులివెందుల పట్టణంలో సుమారు పదివేల ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. వీటితోపాటు అనేక ప్రాంతాలలో తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డికి చెందిన రాంకీ సంస్థ ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. అయితే బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని. వీటి కోసం రాంకీ సంస్థ హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చిందన్నారు. కానీ ఇళ్లకు సంబంధించిన పులివెందుల వరకు బిల్లులు దాదాపు పూర్తయ్యాయని మరికొంత అదనంగానే చెల్లించామన్నారు. ఈ విషయాన్ని హౌసింగ్ ఎండి దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. పులివెందుల వరకు బిల్లులు పూర్తయ్యాయని హౌసింగ్ ఎండి ఒక అఫిడవిట్ వేస్తే స్టేని కోర్టు వేకేట్ చేస్తుందన్నారు. రేషన్ సక్రమంగా కాలేదంటూ ఇటీవల కాలంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు మరికొంతమంది కౌన్సిలర్లు ఆర్డీవోను ఆశ్రయించారన్నారు. ఈ విషయాన్ని కూడా బిటెక్ రవి రాజకీయం చేశారని ఆరోపించారు. ప్రతి విషయానికి 40ఏళ్ల చరిత్ర అంటూ వైఎస్ కుటుంబ సభ్యులను విమర్శించడం మంచిపద్ధతికాదన్నారు. ఈ 18 నెలల కాల వ్యవధిలో తమపై విమర్శలు చేయడం తప్ప బిటెక్ రవి చేసింది శూన్యం అన్నారు. ఇకనైనా బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వేముల మండల వైసీపీ కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి పాల్గొన్నారు

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. పట్టణ పరిధిలో శ్రీ రంగనాథ స్వామి ఆలయం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీవారి ఆలయంలలో ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు సిద్ధం చేశారు.

ఏకాదశి విశిష్టత:

పుష్యమాస శుక్లపక్ష ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అంటారు. ఈ రోజున విష్ణుమూర్తి ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి విచ్చేసి భక్తులకు దర్శనమిస్తాడు కాబట్టి ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ఈ పుణ్య దినాన విష్ణ్వాలయాల్లో ఉత్తర ద్వారం తెరిచి ఉంచుతారు. అర్జునుడికి శ్రీకృష్ణుడు భగవద్గీతను ఉపదేశించింది, క్షీరసాగర మథనం జరిగి హాలాహలం, అమృతం ఉద్భవించింది ఈ రోజునే. పూజలు, హోమాలు, ఉపవాస, జాగరణలకు అధిక ఫలం చేకూర్చే రోజిది. వరిబియ్యంలో దాగివున్న మురాసురుణ్ణి సంహరించింది వైకుంఠ ఏకాదశి నాడేనని పురాణాలు పేర్కొన్నాయి. అందువల్ల ఈ ఏకాదశి నాడు బియ్యంతో చేసిన ఏ పదార్థాలనూ తినకూడదంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే ఏడాదిలోని అన్ని ఏకాదశులూ ఉపవాసం పాటించినట్టేనన్నది పురాణ వచనం. ముర అంటే తామసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. ద్వాదశినాడు అన్నదానం చేసిన వారు పాప విముక్తులవుతారు. ఉప అంటే దగ్గరగా, వాసం అంటే ఉండటం. దైవానికి దగ్గర కావాలనేదే ఉపవాసంలోని అంతరార్థం. పూజ, జపం, ధ్యానం లేదా ఉపాసన మొదలైన సాధనల ద్వారా మనసును శ్రీహరిపై లగ్నం చేస్తే ఉత్తమ ఫలితాలు కలుగుతాయి. ఈ పుణ్యదినాన చెడు పనులు, అబద్ధాలు, దురాలోచనలకు దూరంగా ఉండాలి. బ్రహ్మచర్యం పాటించాలి. అప్పుడే శ్రీహరి అనుగ్రహం కలుగుతుంది. ముక్కోటి ఏకాదశి రోజున నియమనిష్ఠలతో పూజించినవారికి పుణ్యఫలంతో పాటు కార్యసిద్ధి కలిగి మోక్షం ప్రాప్తిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

ఎస్పీ గారూ ! మాకు న్యాయం చేయండి

మునగల రమణమ్మ విన్నపం

విశాలాంధ్ర-కడప రూరల్ : 2025 నవంబర్ 27న తెల్లవారుజామున తెలుగు గంగ కాలనీ వనిపెంట రోడ్డులో ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న పూసల కులానికి చెందిన నా భర్త ఎలక్ట్రిషన్ మునగల వెంకటరమణ సైకిల్ పై వెళుతుండగా వనిపెంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఈశ్వరమ్మ వాహనం ఢీకొట్టడంతో మునగల వెంకటరమణ అక్కడికక్కడే చనిపోయారు. చనిపోయి నెలరోజులైనా నష్టపరిహారం చెల్లించి బాధ్యులపై చర్యలు తీసుకోలేదు. వెంకటరమణను యాక్సిడెంట్ చేసింది ఫారెస్టు వారిదని తెలిసి కూడా మైదుకూరు సిఐ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చనిపోయాడని మైదుకూరు సీఐ తప్పుడు స్టేట్మెంట్ రికార్డు చేశారు. వెంటనే బండి సీట్ చేసి, డ్రైవర్ను అరెస్టు చేసి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఈశ్వరమ్మ పై చర్యలు తీసుకోవాల్సిన సీఐ రమణారెడ్డి ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తూ బాధితులు బ్రతిమలాడిన పట్టించుకోకుండా న్యాయం చేస్తానంటూ మభ్యపెడుతూ వచ్చారు. దీనిపై సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సీఐతో, డిఎఫ్ఓతో, ప్రస్తుత ఫారెస్టు రేంజర్‌తో మాట్లాడిన కూడా ఫలితం లేదు. ఫారెస్ట్ అధికారులు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల యాక్సిడెంట్ జరిగింది అన్న కోణంతోనే కేసు సెటిల్మెంట్ కూడా డ్రైవర్ చేసుకోవాలంటూ ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ బాధిత కుటుంబాన్ని కనీసం మనిషిగా కూడా చూడకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. యాక్సిడెంట్ చేసిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఈశ్వరమ్మ ఇన్సూరెన్స్ లేని వాహనాన్నీ వినియోగించడమే కాకుండా, యాక్సిడెంట్ అయిన తరువాత చనిపోయిన వారి కుటుంబ బాధితులను కనీసం పరామర్శించకుండా పారిపోవడం విచారకరం. ఇన్సూరెన్స్ లేని వాహనాలు ఏ విధంగా వినియోగిస్తారన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రశ్నకు ప్రస్తుత ఫారెస్ట్ రేంజర్ రాష్ట్రంలో ఫారెస్ట్ వాహనాలకు షో రూమ్‌లో చెల్లించిన మొదటి ప్రీమియం మినహా తిరిగి ప్రీమియం చెల్లించడం దాఖలాలు లేవన్నారు. మైదుకూరు సిఐ కూడా ఫారెస్ట్ వాహనాలకే కాదు పోలీసు వాహనాలకు కూడా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించట్లేదని చెప్పారన్నారు. రాష్ట్రంలో పోలీసులు, ఫారెస్ట్ అధికారుల వాహనాలకు ఇన్సూరెన్స్, పర్మిట్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, పొల్యూషన్ నుండి మినహాయింపు ఏమైనా ఉన్నదా అని ప్రశ్నించారు. అధికారులు అధికార పార్టీ నేతలు వెనుకబడిన కులాలకు చెందిన మునగల వెంకట రమణ లాంటి వారి ఆక్సిడెంట్ కనీసం జంతువు కంటే హీనంగా పరిగణిం చడం దుర్మార్గం. యాక్సిడెంట్ చేసిన వాహనానికి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించబడి ఉండి ఉంటే మృతుని కుటుంబం ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా పరిహారం పొందే అవకాశం ఉండేదని అధికారుల బాధ్యతారాహిత్యం నిర్లక్ష్యం వల్ల ఆ అవకాశం కోల్పోవలసి వచ్చింది. యాక్సిడెంట్‌లో చనిపోయిన మునగల వెంకటరమణ సంపాదనపై ఆధారపడి జీవిస్తున్న భార్య, పిల్లలు వీధిన

వేతనాలు అందక కార్మికులకు కష్టాలు : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్సు నైట్ వాచ్మెన్లు మధ్యాహ్న భోజన పథక కార్మికులు అక్టోబర్ నవంబర్ మాసాలు సంబంధించిన వేతనాలు చెల్లించాలని సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి. బాదుల్లా మధ్యాహ్న భోజన పథకం వర్కర్ యూనియన్ గౌరవాధ్యక్షులు చాంద్ బాషా నగర కార్యదర్శి ఉద్దె మద్దిలేటిలు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తామని పెద్దపీట వేస్తున్నామని మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదన్నారు. చిరు కార్మికులైన స్వీపర్సు నైట్ వాచ్మెన్లకు నెలకు 6000 రూపాయల వేతనం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 3000 వేతనం నాము మాత్రం అయినా రెండు నెలలు మూడు నెలలు పెండింగ్లో ఉంచితే కుటుంబాలు ఎట్లా గడవాల అని ప్రశ్నించారు. ఎ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లింగన్న మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా కార్యదర్శి సులోచనమ్మ నాయకురాలు లక్ష్మీదేవి రమణ మస్తానీ భాషా స్కూల్ స్లిప్పర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌసియా నాగలక్ష్మి కుమారి నైట్ వాచ్మెన్ యూనియన్ జిల్లా కార్యదర్శి నరసయ్య మురళి గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను అరికడదాం

విశాలాంధ్ర-పులివెందుల: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్ ప్రమాదాలు అరికడదామని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో సోమవారం 6 వ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం పురస్కరించుకుని రోడ్ ప్రమాదాలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. గాంధీ కూడలి నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్, పాత ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా పూలంగళ్ల వరకు సాగిన ర్యాలీలో సెల్ ఫోన్ వద్దు-ప్రణాలు ముద్దు, బైక్ ప్రయాణంలో హెల్మెట్, కారు ప్రయాణాలలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్ లు చూసుకుని నిబంధనలు పాటించండి రోడ్డు ప్రమాదాలు అరికట్టండి నినాదాలతో హోరెత్తించారు ఆటోలలో పరిమితి మించి ప్రయాణికులతో ప్రయాణం ప్రమాదం అని, మద్యం సేవించి వాహనాలు నడపరాదంటూ అవగాహన కల్పించారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు పోలీస్‌స్టేషన్‌ను సోమవారం పులివెందుల రూరల్ సిఐ రమణ తనిఖీ చేశారు. అంతకు ముందు ఇనగలూరు గ్రామాన్ని సందర్శించారు. అక్కడ పోలీస్ పికెట్‌ను పరిశీలించామని సిఐ తెలిపారు. అక్కడ వర్గనాయకులకు సూచనలిచ్చామన్నారు. ఎటువంటి ఘర్షణలకు తావివ్వకుండా ఉండాలని వర్గనాయకులకు సూచనలు ఇచ్చామన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుత జీవనం సాగించడమే పోలీస్‌యంత్రాంగం ఉద్దేశమని రమణ వెల్లడించారు.

రైస్ కుక్కర్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో సోమవారం సుమారు 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు రైస్ కుక్కర్లు పంపిణీ చేశారు. సింహాద్రిపురం మండల వైసిపి ఇన్‌చార్జి దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాతృమూర్తి దివంగత లక్ష్మీనరసమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సేవాస్ఫూర్తిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి బావ సారెడ్డి కృష్ణారెడ్డి, వారి సహచరులు సురేష్ నాయక్, పార్నపల్లె నాయుడు, ఎర్రగుడిపల్లె కౌన్సిలర్ బొగ్గిటి పురుషోత్తం, వైసిపి నేత, చేనేత విభాగం అధ్యక్షులు ఈశ్వరయ్య, అరుణ్, వాసు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-పెద్దముడెం : మండలంలో కొత్తగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన పి. శ్రావణిని మర్యాద పూర్వకంగా తెలుగుదేశం మండలాధ్యక్షుడు జిట్టా రమణా ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఆయన సోమవారం మండలంలో కొత్తగా విధులు నిర్వహిస్తున్న సందర్భంగా ఆమెకు శాలువా కప్పి ఆమెను సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : అధికారులకు ఆర్డీవో సూచన

విశాలాంధ్ర-తొండూరు: రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవో చిన్నయ్య అధికారులకు సూచించారు. సోమవారం తొండూరులోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.రామచంద్ర అధ్యక్షతన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు,ప్రజలు పలు సమస్యలపై ఆర్డిఓకు వినతులను సమర్పించారు. రైతుల సమస్యల పట్ల అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణారెడ్డి,మండల సర్వేయర్ రాఘవేంద్ర,ఆర్ఐ నాగరాజు,వీఆర్వో మధుసూదన్,రైతులు పాల్గొన్నారు.

16 వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ టోల్ గేట్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఇజెఎసి, జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారానికి 16 వ రోజుకు చేరుకున్నాయి.రిలే నిరాహారదీక్షల్లో బొజ్జావారిపల్లి గ్రామస్తులు దాడిశెట్టి సుదర్శన్ (సిద్దూ),మావిళ్ల సుబ్బయ్య, సుబ్రమణ్యం,మధు, హరికృష్ణ, కొమ్మా తిరుమల ప్రసాద్,మణి, కార్తిక్ ,తుపాకుల వెంకటసుబ్బయ్య, సిద్దంశెట్టి మల్లిఖార్జున, బొక్కసం మహేష్ తదితరులు రిలే నిరాహార దీక్షల్లో కూర్చోన్నారు.ఇజెఎసి, జెఎసి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, పోతురాజు నవీన్,నార్జాల హేమ రాజ్, సిహెచ్ రమేష్ బాబు, పోకల మణి, అంకిపల్లె భువనేశ్వర్, మారెళ్ల రామకృష్ణ, సుమంత్, ముత్యాల పెంచలయ్య, ఎస్ఎన్ శ్రీనివాసులు,ఎ నరసింహారెడ్డి,పి రాజశేఖర్,ఎంవి కుమార్, ఎస్ సుధర్శన్ రెడ్డి, సుకుమార్, చంగల్ రాజు, తులసి, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్ట ప్రీమియర్ లీగ్ టు టెన్ టోర్నమెంట్ సీజన్ 2
సంక్రాంతికి క్రికెట్ పోటీలు
జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని ఉన్న యువకులకు ఉత్సాహంగా సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా గ్రామీణస్థాయి క్రికెట్ పోటలను ప్రారంభించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా, ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులకు పుట్ట ప్రీమియర్ లీగ్ టు టెన్ సీజన్ 2,క్రికెట్ నంది పల్లె గొల్లపల్లి ఎన్జీవి గ్రౌండ్ మైదానంలో 7,1,2026 మ్యాచ్ పోటీలను ప్రారంభమైతాయని ఎంట్రీ ఫీజు 1500 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చివరి తేదీ 6, 1,2026 తేదీన బహుమతులు ప్రకటించారు ప్రథమ బహుమతి, 50,000, ద్వితీయ బహుమతి,30,000,తృతీయ బహుమతి,10,000 ఉంటాయని క్రికెట్ ప్రారంభోత్సవానికి మైదుకూరు శాసన సభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి చేతుల మీదగా ప్రారంభించడం జరుగుతుందని బహుమతులు కూడా ఫైనల్ గా వారి చేతుల మీదనే అందిస్తారని అదేవిధంగా క్రికెట్ పోటీలు కోఆర్డినేటర్ వినయ్ నాయుడు, సంప్రదించాలని, 77 02 11 1002 పూర్తి వివరాలు సేకరించవచ్చని వారు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు.

అవినీతి తగ్గించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే సుపరిపాలన"ప్రధాన లక్ష్యం :నల్లారి

విశాలాంధ్ర- పీలేరు : సుపరిపాలన" పేరుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకురావడం సంక్షిప్తంగా సుపరిపాలన అందించడంలో క్షేత్రస్థాయిలో భాగస్వాములైన క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జ్‌లకు నియామక పత్రాలు అందించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల అవసరాలు తీరుస్తూ, పారదర్శకంగా జవాబు దారితనంతో సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా వ్యవహారాలను నిర్వహించే మానవ హక్కులను గౌరవిస్తూ సాగించడంలో ప్రధాన పాత్ర పోషించిన వారికి కలికిరి ఎమ్మెల్యే కార్యాలయంలో గౌరవ ప్రధంగా నియామక పత్రాలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి తగ్గించడం, సక్రమంగా ఉపయోగించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన "సుపరిపాలన" ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 36 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర -కావలి :వివిఎస్‌యు కావలి జోన్ క్రికెట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్లో ఆరు టీములు పాల్గొన్నాయి. టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు అధ్యక్షులు వహించారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రింది స్థాయి నుంచి ఆటలాడుతూ ఉంటేనే అత్యున్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు ఈ టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గెలుపులను ఓటములను సమానంగా స్వీకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ వాయిల శ్రీనివాసులు తిరుపాలు వివిధ కళాశాల క్రీడాకారులు పాల్గొన్నారు ఈరోజు నిర్వహించినటువంటి క్రికెట్ మ్యాచ్ లో జవహర్ భారతి కళాశాల జట్టు శ్రీ సాయి కాలేజ్ టీం తలపడ్డారు ముందుగా బ్యాటింగ్ చేసిన జవహర్ భారతి జట్టు 15 ఓవర్లకి 92 పరుగులు చేశారు అనంతరం బ్యాటింగ్ దిగిన శ్రీ సాయి కళాశాల జట్టు 86 పరుగులు చేసి 6 రన్స్ తేడాతో జవహర్ భారతి కళాశాల జట్టు విజయం సాధించింది.

బీఎల్ ఓ లు, బీఎల్ ఏలకు అవగాహన

విశాలాంధ్ర -వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలం లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలొ మండలలోని బీఎల్ ఓ లు మరియు బీఎల్ ఏ లకు సోమవారం అవగాహనా కార్యక్రమం తహసీల్దార్ నయీమ్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ కృష్ణవేణి పాల్గొని బి ఎల్ ఓ లు మరియు బి ఎల్ ఏ లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయి లొ ఓటర్ లిస్ట్ తయారు చేయుటంలో ఎక్కడ ఎలాంటి తప్పిద్దాలు లేకుండా భారత ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నిబంధనలు ప్రకారం నిర్వహించాలని తెలియజేశారు.గ్రామ స్థాయి లొ మరణం, పర్మినెంట్ మైగ్రేషన్, పెళ్లిళ్లు అయి గ్రామంలో నివాసం లేని వారిని గుర్తించి ఓటర్ లిస్ట్ తయారు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ ఆర్ ఐ ప్రసాదు, సూపర్వైజర్లు,మండలం లోని బిఎల్ ఓ లు, బీఎల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు..

ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లీ ఇస్తే సహించేది లేదు
సీపీఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరిక

విశాలాంధ్ర -కడపరూరల్ : సంక్షేమ పథకాలకు నిధులను వెంటనే కేటాయించి. పునరుద్ధరించాలి. జనాభా నిష్పత్తి ప్రకారం హక్కులు నిధులు కేటాయించాలి, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లను కల్పించి, ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ లో రిజర్వేషన్లను అమలు చేయాలి, ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు బ్యాక్ అండ్ సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలి, బెస్ట్ అవైలబుల్ స్కీంను వెంటనే పునరు ద్ధరించాలి, ఎస్సీ నిరుద్యోగులకు సబ్సిడీ లోన్లు వెంటనే ఇవ్వాలి ఇలా అనేక దళిత సమస్యలతో నేడు దళిత సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో ఉన్న దళితుల సమస్యలు పరిష్కారం చేయాలని దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లను కులాల వారీగా ఏబిసిడిలు విడగొట్టి విభజించి ఆయా కార్పొరేషన్లకు సంబంధించి నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యమే చేయడం కాకుండా, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళీ ఇచ్చే దౌర్భాగ్య స్థితి నెలకొన్న నేపథ్యంలో, సంవత్సరాలు తరబడి గత పది సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఇచ్చే లోన్లు పాలకులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడంతో ఈ కూటమి ప్రభుత్వం 18 నెలలు కావస్తున్నా ఆన్లైన్లో దళిత యువకులతో లోన్లను అప్లై చేయించుకొని వారికి ఇంటర్వ్యూలు జరప కుండా అన్యాయం చేస్తున్న నేపథ్యంలో దళిత హక్కుల పోరాట సమితి కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వ్యక్తులకు ఇవ్వాల్సిన బ్యాకన్ సబ్సిడీ కూడా 18 నెలలు కావస్తున్న నిరుద్యోగ దళిత పారిశ్రామిక వేత్తలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో ఈ ప్రభుత్వాన్ని నిద్ర లేవడానికి దళిత హక్కుల పోరాట సమితి దళిత సంక్షేమ పథకాలను దళిత అభివృద్ధికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. కావున దళిత సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించి దళితుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ వెంకట్ శివ మహిళా సమైక్య నాయకురాలు భాగ్యలక్ష్మి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున, బ్రహ్మం, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగ దాసరి ఇమ్మానియేల్ మరియు కానగల మునేయ్య, పెంచలయ్య ఏసురత్నం చంద్రగుప్త ప్రసాదు సుధాకర్, సిపిఐ నగర కార్యదర్శి వెంకట్ శివ మహిళా సమైక్య నాయకురాలు భాగ్యలక్ష్మి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున, బ్రహ్మం, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగ దాసరి ఇమ్మానియేల్, కానగల మునేయ్య, పెంచలయ్య ఏసురత్నం చంద్రగుప్త ప్రసాదు సుధాకర్, దళితులు పాల్గొన్నారు..

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ చైర్మన్

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ చేసిన ఏర్పాట్లను సోమవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్దకు చేరుకున్న చైర్మన్ భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, సదుపాయాలపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం శిలాతోరణం, కృష్ణతేజ విశ్రాంతి గృహాల వద్ద ఏర్పాటు చేసిన %బూాణ% టోకెన్ల తనిఖీ కేంద్రంలో తనిఖీ ప్రక్రియను పరిశీలించి భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో భక్తుల కోసం అన్ని ఏర్పాటు సిద్ధం చేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పోలీసులు, విజిలెన్స్, టీటీడీ యంత్రాంగం సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, నరేష్, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభీష్టం మేరకే జిల్లాల పునర్విభజన-సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి
ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటున్నాం
ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సీఎం చంద్రబాబు

నెల్లూరు : ప్రజలు కోరుకున్న విధంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జిల్లాల్లో మార్పులు చేర్పులు చేసిందనిసర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరులో కొనసాగించడాన్ని స్వాగతిస్తున్నాం. మా వినతులను మన్నించి సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ మండలాలను యథాతథంగా కొనసాగిస్తున్నారు గూడూరు నియోజకవర్గంలో ప్రధాన భాగమైనమూడు మండలాలు నెల్లూరులోకలపడం సంతోషం 2024 ఎన్నికల సందర్భంగా గూడూరుప్రజలకు చంద్రబాబు నాయుడు,లోకేష్ బాబు ఇచ్చినహామీనినెరవేర్చినట్టయింది కందుకూరు నియోజకవర్గ ప్రజలు కూడా మొదటి నుంచి ప్రకాశం జిల్లాలోఉండాలనేకోరుకున్నారు.వారి కోరికను కూడా ప్రభుత్వం నెరవేర్చింది ప్రజలు కోరుకున్నట్టుగా రైల్వే కోడూరు తిరుపతి జిల్లాలోకి, రాజంపేట కడప జిల్లాలోకి, రాయచోటిని మదనపల్లి-అన్నమయ్య జిల్లాలో కలిపారు ఆయా ప్రాంతాల ప్రజలు సౌకర్యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబు నాయుడికి ప్రజానీకం రుణపడివుంటారు.కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరులో కొనసాగించడంతో పాటు గూడూరు పట్టణం, గూడూరు, చిల్లకూరు, కోట మండలాలనుశ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో కలిపిన సీఎం చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

సిమెంట్ రోడ్ పనులకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి

విశాలాంధ్ర- చిట్వేల్ : చిట్వేల్ మండలం కందుల వారిపల్లి పంచాయతీలో రూ.48 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు ప్రభుత్వ విప్,రైల్వే కోడూర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల అభివ ృద్ధితో గ్రామాల రూపురేఖలు మారనున్నాయని, ప్రతి కాలనీకి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పిం చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కందుల వారిపల్లి ప్రజలకు అభివృద్ధి కోసం నూతన సిమెంట్ రోడ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యం మరియు అభివృద్ధి కి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి యువ నాయకులు రాజుగుంట నరసింహ, జనసేన నాయకులు మాదాసు నరసింహ, ఓబినేని రంగయ్య యాదవ్ ,కే. కందులవారిపల్లి సర్పంచ్ చంద్రకళ, ఏదోటి రాజా, చంద్రమోహన్, శివప్రసాద్ రాజు, బొబ్బిళ్ళ చెంగల్ రాయుడు, బొంతల నాగేష్, కొనిశెట్టి సుబ్బరాయుడు, జనసేన నాయకులు మద్దూరి మన్మథ, డాక్టర్ మహేష్, గిరిగా నాగయ్య యాదవ్, యానాది రాజు, వెంకటరమణ యాదవ్, సుబ్రమణ్యం యాదవ్, చంద్ర, శ్రీను, కొత్తూరు ఈశ్వరయ్య, బందారు మణి , సురేంద్ర యాదవ్ గ్రామస్తులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సొమ్ము కోట్లలో...చర్చ మాత్రం 10 నిమిషాలు
ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులదే-ఇర్ఫాన్ భాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో వంద కోట్ల బడ్జెట్ ఆమోదం కోసం నిర్వహించిన కీలక కౌన్సిల్ సమావేశాన్ని కేవలం పది నిమిషాల్లోనే హుటా హుటిన ముగించడం వెనుక మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌కు సంబంధించిన రూ.1.23 కోట్ల లావాదేవీలపై చర్చ తప్పించుకునే ప్రయత్నమే కారణమని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష అన్నారు. సోమ వారంకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రారం భోత్సవాలు, ఓపెనింగ్ కార్యక్రమాలకు బిజీగా ఉండే ఎమ్మెల్యే వంద కోట్ల బడ్జెట్ ఉన్న అత్యంత కీలక సమావే శానికి హాజరు కాకపోవడం అనేక ప్రశ్నలకు దారి తీస్తోందన్నారు. సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు కూడా చర్చ లేకుండానే సభను త్వరగా ముగించడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని తెలిపారు. మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌లో అక్షరాలా రూ.1 కోటి 23 లక్షల మేర చట్టవ్యతిరేక లావాదేవీలు జరిగాయని, దీనిపై మున్సి పాలిటీ కమిషనర్ స్వయంగా ధ్రువీకరించారని గుర్తు చేశారు. ఒకవైపు మున్సిపాలిటీ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉండగా, మరోవైపు రికార్డులు లేకుం దా కోట్ల రూపాయల లావాదేవీలు జరగడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సామాన్యుడికి ఇంటి పన్ను కట్టకపోతే వడ్డీ, చక్రవడ్డీ విధిస్తే, ధనికులకు మాత్రం నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు.మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌కు పర్యటనల కోసం వాహన సౌకర్యం ఉన్నప్పటికీ, ఎక్కడెక్కడ పర్యటించారో, ఏ సమస్యలు పరిష్కరించారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పట్టణంలో పరిష్కరించిన ప్రధాన సమస్యల వివరాలు వెల్లడించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇద్దరూ ఈ అంశంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. అంశాలన్నింటిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేశారు.

చిట్వేలిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ

విశాలాంధ్ర-చిట్వేలి : మండల కేంద్రమైన చిట్వేలిలో సోమవారం జిల్లా ఆహార బాధ్రతా అధికారిషమీం భాష దుకాణాలను తనిఖీ చేశారు.చిల్లర దుకాణాలు, కిరాణా షాపులు, కూల్డ్రింక్స్ షాప్‌లు, సూపర్ మార్కెట్లు తదితర షాపులను తనిఖీ చేశారు. ఈ మేరకు ఒక కూల్ డ్రింక్స్, ఒక సూపర్ మార్కెట్ లో కాలంచెల్లిన ఆహార పాదార్థా లను కనుగొన్నారు. వాటిని స్వాదినం చేసుకొని సంబందిత షాలకు నోటీసులు జారిచేశారు.కాలం చెల్లినపధార్థాలను అమ్మరాధని, అట్లు అమ్మిన దుకాణా దారులపై చట్టపరమైన చర్యలుతీసుకుంటామని హేచ్చరించారు.ఆహార పదార్థాలను కొనుగోలు చేసేటప్పుడు వాటిపై ఉన్న కాలపరిమితిని గమనించాలనిప్రజలకు సూసించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు శ్రీ సీతారామ స్వామి ఆలయం ఉత్తరద్వార దర్శనం..

విశాలాంధ్ర-చిట్వేల్ : వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని చిట్వేల్ టౌన్ గాజుల వీధి శ్రీ సీతారామ స్వామి ఆలయం నందు ఉదయం 05:30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది ఆలయ కమిటీ తెలియజేశారు. సాంప్రదాయ వస్త్రాలతో విచ్చేసి, స్వామిని దర్శించి, ప్రసాదం స్వీకరించాలని ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు తెలియజేశారు.

కరాటే పోటీలలో ప్రతిభ చూపిన శ్రీ సాయి తేజ హై స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - ఖాజీపేట: మండల కేంద్రంలోని శ్రీ సాయి తేజ హై స్కూల్ విద్యార్థులు కరాటే పోటీలలో విశేష ప్రతిభ కనబరిచినట్లు స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వరి పేర్కొన్నారు. చాపాడు మండలం సిబిఐటీ కళాశాలలో ఆదివారం జరిగిన కరాటే కాంపిటేషన్ పోటీలలో శ్రీ సాయి తేజ హై స్కూల్ విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో ఆడి గోల్డుమెడల్స్ సి.కౌశిక్, కె.వెంకటనిఖిల, మహమ్మద్ ఉస్మాన్, విశ్వక్షనలు సాధించడం, సిల్వర్ మెడల్స్ ఐదుగురు, బ్రాంజ్ మెడల్స్ ముగ్గురు సాధించారన్నారు. ఈసందరరేగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను స్కూల్ కరెస్పాండెంట్ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ ఎస్.యమ్.బాష, ఆనంద్, పాఠశాల ఉపాధ్యాయులు,కరాటే మాస్టర్ కుమార్ అభినందించారు.

విశాలాంధ్ర 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అవధూత కొండయ్య స్వామి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో విశాలాంధ్ర దినపత్రిక 2026 నూతన క్యాలెండర్‌ను ఓం దిగంబర అవధూత కొండయ్య స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయంకాలం విలేఖరి వై. వెంకటసుబ్బయ్య, విశాలాంధ్ర విలేఖరి బండి చిన్నయ్య, కొండయ్య స్వామి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండయ్య స్వామి మాట్లాడుతూ నిత్యజీవితంలో క్యాలెండర్ ప్రతి మనిషికి అవసరమని అన్నారు. విశాలాంధ్ర దినపత్రిక అన్ని వివరాలతో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను తయారు చేయడం అభినందనీయమన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఇఓ

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాలలో పారిశుధ్యంపై పంచాయితీ ఇఓ యు గురుమోహన్ ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త చెదారాన్ని ట్రాక్టర్‌ల ద్వారా తొలగించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పంచాయితీలోని వివిధ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్తను గుర్తించి పొక్లెయిన్ ద్వారా చెత్తను ట్రాక్టర్‌లో వేసి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు.మురికి కాలువలలో పేరుకుపోయిన బురద మట్టిని,చెత్త చెదారాన్ని తొలగిస్తున్నారు.దశల వారీగా అన్ని ప్రాంతాలలో చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేయనున్నారు.

ప్రొద్దుటూరు దేవస్థానంలో హుండీ లెక్కింపు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోనిశ్రీ సుంకు వెంకట సుబ్బయ్య సత్రం అనుబంధ ఆలయమైన దత్తాత్రేయ స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కించగా 20.11. 2024వ తేది నుండి సోమవారం వరకు అనగా దాదాపు ఒక సంవత్సరం ఒక నెలకు గాను 50వేల 236 రాబడి వచ్చినట్లు ఇన్స్ స్పెక్టర్ ఏ.కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్రం ఫౌండర్, ఫ్యామిలీ మెంబర్ ఎస్వీఆర్ఎస్ రాజశేఖర్, కార్యనిర్వహణ అధికారి శ్రీధర్, ఏం.శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్,అర్చకులు పాల్గొన్నారు.

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో మురిగేషన్ పిచ్చి ముత్తు సంస్మరణ సభ

విశాలాంధ్ర -మదనపల్లె: చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందం తండ్రి కీర్తిశేషులు మురుగేషన్ పిచ్చి ముత్తు 33వ సంవత్సర సభకు ప్రత్యేక అతిథిగా ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు లలితమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ కీర్తిశేషులు మురిగేషన్ పిచ్చి ముత్తు ఒక అనాథగా వీధి బాలుడుగా వారాల అబ్బాయిగా జీవనం గడుపుతూ పట్టుదలతో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వరకు చదువుకొని శ్రీశైలండ్యామ్‌లో విధులు నిర్వహిస్తూ రిటైర్మెంట్ తర్వాత ఆంధ్రప్రదేశ్లోని సిటిఎంలో వచ్చి జీవనం గడిపారని తెలిపారు. పోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు లలితమ్మ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి సుబ్రహ్మణ్యం బాబు,మొదలియార్ సంఘం అధ్యక్షులు నాగ, ముత్తు ఆంగ్ల మధ్య పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు కీర్తిశేషులు మెరిగేషన్ పిచ్చి ముత్తు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బెడ్ షీట్లు, స్వెటర్లను బోర్డ్ఆఫ్ డైరెక్టర్స్,ప్రత్యేకఅతిథిపోర్డ్ లలితమ్మ అందించారు.